

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 26, అక్టోబర్ 2024 పేజీలు: 04

# చిల్లర రాజకీయాల కోసం రాలే..

- సీఎం సహకారంతో పాలకుర్తిని అభివృద్ధి చేస్తా..
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


# అభివృద్ధి కోసం వచ్చాం..

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్) -అక్టోబర్ 25:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేసి పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసిందని, తాజాగా గ్రామాల అభివృద్ధికి సీఆర్ఆర్ నుండి రూ.22కోట్లు, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టీఎఫ్ సీడీ నుండి రూ.5కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే అభివృద్ధి జరుగుతుంద న్నారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వంలో ఆర్థిక దోపిడీ, ఆర్థిక నష్టం చేసి రూ.7లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. ఎంత అప్పు ఉన్నా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడన్నా రు. గత ప్రభుత్వంలో అభివృద్ధి చేయని నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడడం సిగ్గుచేట న్నారు. చిల్లర రాజకీయాల కోసం పాలకుర్తికి రాలేదని.. అభివృద్ధి కోసమే వచ్చామన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజల అవస రాలు తీర్చేందుకు ప్రభుత్వమే మీ దగ్గరికి వచ్చి మిగతా 2లో..



# దాశరథి జీవితం భావితరాలకు ఆదర్శం



- తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు దాశరథి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా దాశరథి జయంతి వేడుకలు
- జయంతి వేడుకలకు హాజరైన సాహితీవేత్తలు

2లో..

# పద్మయ్య, సైదమ్మకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



ఫోకస్ న్యూస్ ప్రతినిధి, -అక్టోబర్ 25:

తొర్రూరు మండలం వెలికట్ట గ్రామంలోనీ మన్నెం పద్మయ్య-సైదమ్మ పెంకుటిల్లు షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు కాలడంతో ఇంట్లో ఉన్న సామాన్లు సర్టిఫికెట్లు కాలి బూడిద అయిపోయ్యాయి. విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసనసభ్యురాలు మిగతా 2లో..



# చిల్లర రాజకీయాల కోసం రాలే..
# అభివృద్ధి కోసం వచ్చాం..

(మొదటి పేజీ తరువాయి..)
పరిష్కారం చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాండ్ల తిరుపతి రెడ్డి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,



జిల్లా నాయకులు గంజి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు మల్లేశం గౌడ్, ధరావత్ సోమన్న, సోమిరెడ్డి, వెంకటరెడ్డి, దేవేందర్ రాజు,ప్రసాద్, వెంకన్న, తండా రవి, సాయి మల్లు, తదితరులు పాల్గొన్నారు.



## పెంట్యాల పుల్లయ్య అరెస్ట్‌కు నామ ఖండన

ఖమ్మం, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 25: చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ ను బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్య లపై పోరాడుతున్న బిఆర్ఎస్ నాయకులను తప్పుడు కేసులతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నామ పేర్కొన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న పెంట్యాల పుల్లయ్య వారి కుటుంబం మొదటి నుండి ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తున్నారని అటువంటి వారి పై కక్ష సాధింపులో భాగంగా వేధించడం సరి కాదు అన్నారు. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అరెస్ట్ చేయడం తగదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం ప్రజాస్వామ్య హక్కు అని నామ స్పష్టం చేశారు. ఈ హక్కులను అడ్డుకోవడం, నాయకులను అరెస్ట్ చేయడం ప్రజా హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించడం, ప్రజల గొంతుకగా నిలవడం ఒక రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ నేతల కర్తవ్యం అని వివరించారు. పెంట్యాల పుల్లయ్య పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని నామ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పద్మయ్య సైదమ్మలకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి





(మొదటి పేజీ తరువాయి..)
మామిడాల యశస్విని రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పద్మయ్య సైదమ్మలతో మాట్లాడి ఇల్లు దగ్గం అవ్వడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పద్మయ్య సైదమ్మల ఇల్లు షార్ట్ సర్క్యూట్తో కాలిపోవడం చాలా బాధాకరమని కచ్చితంగా ఇట్టి దంపతులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు అట్టి దంపతులకు తక్షణ ఆర్థిక సహాయం అందచేశారు. ఎమ్మెల్యే వెంట.. మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, ఉన్నారు.

## దాశరథి జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం

- తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు దాశరథి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా దాశరథి జయంతి వేడుకలు
- జయంతి వేడుకలకు హాజరైన సాహితీవేత్తలు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) -జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మహనీయుడు కవి దాశరథి అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాశరథి శత జయంతి వేడుకలను తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా చైతన్య సమితిలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తోపాటు తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్ సాహితీవేత్తలు డాక్టర్ నాలేశ్వరం శంకరం, డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్ రెడ్డి, అర్థ చంద్రప్రకాష్ రెడ్డి, పాలడుగు సరోజినీ దేవి, డాక్టర్ రాధా కుసుమ వంటి ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ మాట్లాడు తూ దాశరథి జీవితం భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలో ఎంతో మంది కవులను స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు మహాకవి దాశరథి అని నేటి తరానికే కాకుండా భావితరాలకు కూడా ఆదర్శప్రాయుడని అన్నారు. అంతకు ముందు తెలంగాణ ప్రభుత్వం సాహిత్య త్రైమాసిక పత్రిక 'పునాస' సంచికను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమ మరికొండరు కవులతో కలిసి ఆవిష్కరించారు. జాతీయ స్వతంత్ర పోరాట సమయంలో నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని నిరసిస్తూ ప్రజలను తమ రచనల ద్వారా చైతన్యపరిచి తెలంగాణ ప్రాంత విముక్తికి ఊపిరి పోసాడని గుర్తు చేశారు. అదే సందర్భంలో పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. పండిత కుటుంబం లో పుట్టిన దాశరథి సంస్కృతాంధ్ర, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యాన్ని కలిగి అద్భుతమైన రచనలు చేశారని తెలిపారు. అగ్ని ధార, రుద్రవీణ, తిమిరంతో సమరం, మహోంద్రయం, అమృతాభిషేకం ఆయనను మహాకవిగా నిలబెట్టాయని పద్యం, వచనం, గేయం, నాటకం కథ అనువాదం వంటి ఎన్నో ప్రక్రియలలో ఆయన తమ రచన వ్యాసంగాన్ని కొనసాగించి కేంద్ర రాష్ట్ర సాహిత్య అవార్డులతో పాటు కళా ప్రపూర్ణ గౌరవ డాక్టరేట్ పురస్కారాలు అందుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన శత జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మల్లయ్య రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



మహిళా సంఘాలకు ప్రభుత్వం శిక్షణలు, ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుంది.

మహిళలకు 17 రకాల వ్యాపారాలకు ప్రోత్సాహకాలు అందిస్తుంది.

విద్యార్థుల కు నాణ్యమైన విద్యా బోధన అందించాలి.

పార్టీలకు అతీతంగా జిల్లాను అభివృద్ధి చేసుకుందాం..

గోవిందరావుపేట ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 25

మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావు పేట మండలం, చాల్వాయి ఆదర్శ పాఠశాల లో కంప్యూటర్ ల్యాబ్, (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10 కంప్యూటర్ల తొ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




ప్రారంభించారు. అనంతరం చాల్వాయి లోని ట్రైనింగ్ సెంటర్లో %యాం+% మహిళలకు %ఖూనాూ% ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో కుట్టు మిషన్ 25 రోజుల శిక్షణ, ఉత్పత్తి కేంద్రంను మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా టీచర్ల యొక్క సమస్యలు పెండింగ్లో ఉంటే సీఎం గారు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమోషన్ ఇచ్చి, ట్రాన్స్ఫర్స్ చేయడం జరిగిందని అన్నారు. 60 రోజులలో నోటిఫికేషన్ ఇచ్చి దాదాపుగా 11,000 మందికి టీచరు ఉద్యోగాలు ఇచ్చినటువంటి ఘనత కూడా ఈనాటి ప్రభుత్వానిదే అన్నారు. ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆలోచనతో మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. ఆధునికమైనటువంటి విద్య, కంప్యూటర్ విద్య అందాలానే ఉద్దేశం తో పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలను ములుగు జిల్లా పిలువడం జారుతుందని అన్నారు. ములుగు అంటే వెనుకబడ్డ జిల్లా అని మనం చెప్పుకుంటున్నాము. కచ్చితంగా జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకురావాలని అన్నారు. మానసిక ఉత్సాహం, ఉల్లాసం ధైర్యం, గౌరవించే మనస్తత్వం కూడా నేర్చుకోవాలని అన్నారు. పేదల పట్ల ప్రేమ కరుణ ఉండాలనీ ఆన్నారు. ప్రతి గ్రూపుకు రెండు లక్షల నుంచి 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందనీ ఆన్నారు. ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహిళలు బాగుంటేనే గ్రామాలు సమాజం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థుల లకు హితవు పలికారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం మెరిట్ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అంకితభావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. జీవితంలో ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలని, అయితే ఏ రంగంలోనైనా పోటీ సాధారణమని, ప్రత్యేకించి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వ్యాపార రంగంలో స్థిరపడాలనుకుని శిక్షణ పొందిన మహిళ అభ్యర్థులు అంకితభావంతో, కష్టపడి పని చేస్తే తప్పనిసరిగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఉషా కంపనీ డిప్యూటీ మేనేజర్ రాజ్ కుమార్, ఏపీడి, తహసిల్దార్, ఎంపీడీవో, ఏటీఎంలో, వివో లు, సిఏలు, మహిళా సంఘ సభ్యులుసంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) అక్టోబర్ :25

సంగారెడ్డి జిల్లా కంది మండలం కలివేముల గ్రామానికి చెందిన బామిని శేఖర్ తండ్రి పండరి, వయస్సు 28 సంవత్సరాలు తాను నడుపుతున్న ట్రాక్టర్ నెంబర్ %ూా 39 +ఔ% 0014 గల దానిని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మామిడి చెట్టును టక్కరివ్వగా ట్రాక్టర్ బోల్తా పడి బలమైన గాయాలు అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి అన్న బామిని రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడమైనదని ఇంద్రకరణ్ పిఎస్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## నాగ్సాన్ పల్లి లో ఐకెపి సెంటర్ ప్రారంభం

( నేటి ఫోకస్ న్యూస్ ) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి / అక్టోబర్ 25:





మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సా న్ పల్లి గ్రామంలో డిఆర్డీఏ ఐకెపి గ్రామ ఐక్య సంగం ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏ పీ ఎం సాయిలు ఈ కార్యక్రమంలో రైతులు మరియు వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మండల ఏపీఎం సాయిలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్కి 500 ప్రకటించారు. బోనస్ రావాలంటే ధాన్యాన్ని శుద్ధి చేసి వరి ధాన్యాన్ని వ్యవసాయ అధికారి నిర్ధారించిన ధాన్యానికి మాత్రమే బోనస్ వస్తుందని తూకం వేసిన గోనెసంచిని పల్టాయించి దానికి కుట్టు వేసే సుతిలి కూడా గ్రీన్ కలర్ వేసి ఉండాలని రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చోటే మియా, రామప్ప దావీదు, సి ఎ గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు దండోల్ల జ్యోతి, గ్రామ సెక్రెటరీ దుర్గ భవాని మరియు గ్రామ రైతులు,మాజీ ఏడుపాయల చైర్మన్ నర్సింలు గౌడ్, దండోల్ల సామెల్, శ్రీనివాస్ గౌడ్,మోహన్ రెడ్డి, లచ్చిరెడ్డి, దండెం దుర్గేష్, తలారి దుర్గయ్య,యాదగిరి, బీరప్ప, ఎర్రం రవీందర్, దేవేందర్ రెడ్డి, జోగేలి సూర్య సింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ ఎవరి సొత్తు కాదు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్)అక్టోబర్ :25

సదాశివపేట్ పట్టణం లో భవిత కళాశాలో విద్యార్థులకు టాలెంట్ పరీక్షలో ఒకరిపై ఒకరు పోటిగా ఎక్కువ మార్కులు తెచ్చుకోవడం చాలా సంతోషకరమని భవిత కాళాశాల కరస్పాండెంట్ బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఒక్కరిపై ఒక్కరు పోటీగా మార్కులు తెచ్చుకోవడం ద్వారా భవిత కళాశాలకు మరింతగా పేరు ప్రతిష్టలు తేవడం చాలా సంతోషకరమన్నారు. ఒక్క పరీక్షలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థి మరొక ఎగ్జామ్ లో ఫస్ట్ ర్యాంకు వచ్చిన విద్యార్థి లాస్ట్ ర్యాంకు కూడా రావచ్చు కాబట్టే టాలెంట్ ఎవరి సొత్తు కాదని తెలిపారు. తెలివితేటలను ఎవరు కూడా ఒకరి ద్వారా




మరొకరు దొంగలించలేరని, చదువులో రాణిస్తే జీవితం బంగారు భవిష్యత్తుగా పయనిస్తుందన్నారు. ఇంటర్మీడియట్ అనేది విద్యార్థి జీవితానికి మలుపు వంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్ ఇన్స్పెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

## అతి త్వరలో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ

## బిజెపి మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండుల్ల జగదీష్



**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ కంటోన్మెంట్ అక్టోబర్ 25:**

శాంతి భద్రతల విషయంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో, బోయిన్ పల్లి ఎస్.హెచ్.ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి ప్రజలకు ఎంతో దగ్గరయ్యారని, బిజెపి మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండుల్ల జగదీష్ బాబు అన్నారు. శుక్రవారం నాడు లక్ష్మీనారాయణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, పార్టీలకు అతీతంగా నేతలు, ప్రజలు హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుండుల్ల జగదీష్ బాబు మాట్లాడుతూ... అతి తక్కువ కాలంలోనే బోయిన్ పల్లి ప్రజలకు ఎంతో దగ్గరయ్యారని, అలాంటి గొప్ప ఇన్స్పెక్టర్ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది, పేద ప్రజలకు ఇంకా సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఉపాధ్యక్షులు సందిరి శంకర్, దళిత నాయకుడు రాజు, తదితరులు హాజరై ఇన్స్పెక్టర్ లక్ష్మా నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# వైద్య విద్యార్థినికి ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి పట్టణానికి చెందిన కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ కూతురు శ్రావణి ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాలలో సీటు సంపాదించింది. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి శుక్రవారం నాగన్న ఇంటికి వెళ్లి శ్రావణి కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో బాగా రాణించి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పెండెం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాండ్ల, తిరుపతిరెడ్డిని సన్మానించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి**

ఈ రోజు తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పాలకుర్తి నియోజకవర్గ నాయకులు,ఇటీవల కాలంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన హనుమా%శీ%డ్ల తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు, మండల పార్టీ నాయకులు,రెంటలా గోవర్ధన్ రేడ్డి, చిర్ర మల్లయ్య,గబ్బట బాబు,ఊళ్ళే%శీ%గల యాదగిరి, ఊళ్ళే%శీ%గల నర్సయ్య,గిరగాని రాజు,సారంగం, చెడుపాక వెంకట్, సుదర్శన్, శ్రీను, గు%శీ%టుక యాకయ్య మరియు నాయకులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 25**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను మండలంలోని 26 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. చెక్కుల పంపిణీలో ఎటువంటి అవినీతికి తావు లేదన్నారు. పార్టీలకు అతీతంగా చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వారి వెంట, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తహసిల్దార్ హుస్సేన్, ఎంపిడిఓ లక్ష్మీ నారాయణ, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి / అక్టోబర్ 25:**




మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండల కుచనపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి సుభాష్ రెడ్డి తల్లి మరణించిన వార్త తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షులు మరియు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు

## బోయిన్ పల్లి సోషల్ వర్కర్ రామారావు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 25:**

బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి విధుల పట్ల ఎంతో అప్రమత్తంగా ఉంటారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వంకంగా కలిసిన, బోయిన్ పల్లి సోషల్ వర్కర్ రామారావు వారి బృందంతో కలిసి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... బోయిన్ పల్లిలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా, అన్ని వర్గాల మతాల వారితో మమేకమై, శాంతి భద్రతలను కాపాడుతూ, బోయిన్ పల్లి ప్రజలతో



సోదర భావంతో ముందుకు వెళుతున్న ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డికి బోయిన్ పల్లి ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. మరి అదే విధంగా వరప్రసాద్, పవన్, కళ్యాణ్, నిధి, గణేష్, రవి, విజయ్, మౌలా, జెపి యువసేన సభ్యులు హాజరై లక్ష్మీనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# నిరుపేదలకు అభివృద్ధి ఫలాలు అందాలి..

◆ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ

భద్రాద్రి కొత్తగూడెం, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 25:

అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ఉన్న నిరుపేద గిరిజనులకు అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు అయన భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్‌కు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, కొత్తగూడెం, భద్రాచలం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్,అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడారు.









# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం కొనుగోలు చేయాలి

◆ రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 25:

మండలంలోని తీగారం,లక్ష్మీనారాయణపురం, గ్రామాలలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానీదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యాగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు. ప్రతి దానం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ మరియు వివిద మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు,స్థానిక రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లు అధైర్య పడకండి ప్రభుత్వం అండగా ఉంటుంది.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 25:

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి పరిష్కరించే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రభుత్వ పథకాన్ని నిరుపేద ప్రజలకు అందించే బాధ్యతగా ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ ముందుండి పనిచేయాలని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మీకు కచ్చితంగా న్యాయం చేస్తుందని ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క కి తెలియజేసి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ గత 19సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో మా జీవితాలను నెట్టుకొని వస్తున్నామని, పిఆర్‌సి విధానానికి అనుగుణంగా జీతాలు లేకపోవడంతో మేము మా కుటుంబాలను ఆర్థిక భారంతో నెట్టుకొస్తున్నామని, అంతేకాకుండా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏ ఉద్యోగికి లేనివిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ల మీద ఆచరణకు సాధ్యం కానీ టార్గెట్లు మోపుతూ పని దినాల విధానంతో 4779 సర్క్యులర్ తెచ్చి గత 19 ఏళ్లుగా మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేసిన కూడా ఓర్చుకుంటూ పనిచేసిన మా ఉద్యోగాలను తొలగించే విధంగా ఉన్న సర్కులర్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదు. అట్టి సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలుపుటకు ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ కలిసి ప్రభుత్వానికి నోటీసు ఇచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 మార్చి 13న అకారణంగా విధుల నుండి తొలగించి రెండు సంవత్సరాల ఐదు నెలలు విధుల నుంచి తొలగించి నాన్న ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని, అందు వల్ల మా ఫీల్డ్ అసిస్టెంట్ మిత్రులు దాదాపు 128 మంది ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందని, గత ప్రభుత్వం మేము సమ్మె చేయడానికి ముందు పని చేసిన 4నెలల జీతాన్ని కూడా ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి పరిస్థితులలో తెలంగాణలోని ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లు అసెంబ్లీలో పలుమార్లు గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మా ఉద్యోగాలు మాకు ఇప్పించడం కూడా జరిగిందని వారు గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు రెండవ పిఆర్సికి అనుగుణంగా జీతాలు పెంచాలని, అదేవిధంగా ఉద్యోగ భద్రత అంశాన్ని కూడా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని వారు తెలిపారు.

### ఫీల్డ్ అసిస్టెంట్ల యొక్క ప్రధానమైన డిమాండ్లు..

**1,మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి కల్పించాలి.**

**2,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 35000 చెల్లించాలి.**

**3, అర్హత గల ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పిస్తూ మండల పరిధిలో బదిలీలు కల్పించాలి.**

**4, వీళ్ళ అసిస్టెంట్లకు ఉద్యోగ సమయంలో మరణించిన వారికి పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.**

**5,గత ప్రభుత్వంలో పని చేసి కోల్పోయిన 31 నెలల జీతాలను వెంటనే తిరిగి ఇప్పించాలి.**

ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఫీల్డ్ అసిస్టెంట్లు గూడెల్లి యాకయ్య, బండి దేవేందర్, కందిక కుమారస్వామి, గట్టి గొర్ల సతీష్, ధర్మారపు కృష్ణంరాజు, సుధాకర్, సమ్మయ్య,ఠాగూర్, సిహెచ్ కవిత,జి రజిత, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

